మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# 83 మందికి విముక్తి

- జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్
- 54 కేసులు నమోదు చేశాం
- జిల్లా ఎస్పీ డి.జానకి వెల్లడి




జిల్లా ఎస్పీ డి.జానకి (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమంలో భాగంగా జనవరి నెలలో మహబూబ్‌నగర్ జిల్లా వ్యా ప్తంగా ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు తదితర ప్రాంతాలలో నెలరోజుల పాటు నిర్వహించిన ఈ దాడులలో భాగంగా మొత్తం 83మంది బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించాం అని ఎస్పీ తెలిపారు. వీరిలో 7 మంది బాలికలు, 76 మంది బాలురు ఉన్నారని చెప్పారు. తెలంగాణకు చెందిన వారు - ముగ్గురు బాలికలు, 48 బాలురు ఇతర రాష్ట్రాలకు చెందినవారు - నలుగురు బాలికలు, 28 బాలురు బాలబాలికలను అక్రమంగా పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుని మొత్తం 54 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. విముక్తి పొందిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించగా, సిడబ్ల్యూసీ సభ్యులు పిల్లల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, పిల్లలను తిరిగి చదువుల వైపు మళ్లించేందుకు సూచనలు చేసి, అనంతరం తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారని తెలిపారు. ఈ తరహా అక్రమాలపై ఇకపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరిస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం నోడల్ అధికారిగా వ్యవహరించారని, ఆపరేషన్ స్మైల్ బృందం సభ్యులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రాణాలు తీసిన అతివేగం..

- ఓవర్టేక్ చేయబోయి డీసీఎం, జెసిబిలను ఢీకొన్న ద్విచక్ర వాహనం: ఇద్దరు వ్యక్తులు దుర్మరణం
- చారకొండ మండలం లో ఘటన



**కల్వకుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త:** యువకుల అతివేగం వల్లే ప్రాణాలు పోయిన ఘటన నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో చోటు చేసుకున్నది. చారకొండ మండలం తిమ్మాయిపల్లి వద్ద జడ్చర్ల కోదాడ జాతీయ రహదారిపై వాహనాలను ఓవర్టేక్ చేయబోయి బైక్ నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు -మిగతా4లో..



జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న పార్టీ శ్రేణులు

# భగ్గుమన్న బిఆర్ఎస్

## కెసిఆర్‌కు సిట్ నోటీసులపై నిరసనల హోరు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు
- ఇకనైనా డ్రామాలు ఆపి పథకాలు అమలు చేయాలని నేతల హితవు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు నాయకులు మాట్లాడుతూ 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసి 12 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన త్యాగశీలి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని, అలాంటి మహోన్నత వ్యక్తిపై ఇష్టానుసారంగా సిట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అబద్ధాలు మోసాలు, కెసిఆర్‌ను తిట్టడం తప్ప చేసిందేమీ లేదని, పాలమూరు ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయకుండా ఈ ప్రాంతాన్ని ఎండబెడుతుందని పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. తమ అధినేతపై ఇష్టారీతిగా మాట్లాడితే ఇక మీదట ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు.

# సిట్ విచారణ ఉత్తదే..

- కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి
- స్కాంల గురించి ప్రశ్నిస్తే.. కేసులంటూ డైవర్ట్
- కక్షపూరితంగానే ఉద్యమ నేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా. సి.లక్ష్మారెడ్డి
- జడ్చర్లలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ



జడ్చర్లలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, డా. సి.లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** సిట్ పేరుతో కాంగ్రెస్ కాలయాపన చేయడం తప్ప మరొకటి కాదని, ఇలాంటి చర్యలు మరోసారి చేపడితే తామంతా చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జడ్చర్ల పట్టణంలో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చి, విచారణ చేస్తున్నందుకు మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి నాయకత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జిలు, నల్ల జెండాలతో సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. కేసీ ఆర్‌ను విచారణకు పిలవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కేసీఆర్ కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇచ్చారని, ఈ సిట్ నోటీసులు, విచారణ అంత డ్రామా అన్నారు. రెండేళ్లుగా కేసులు ఏం లేకపోవటంతో సాగదీస్తున్నారని, ప్రభుత్వంలో స్కాంలు, మంత్రుల పంచాయతీ బయటపడ్డ ప్రతిసారీ కేసులు, నోటీసుల డ్రామా ఆడుతున్నారని దుయ్యబాట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ కేసు తెరమీదకు తెచ్చారని, వాళ్ళ చేతగాని తనం కప్పి పుచ్చుకోవడానికి ఇదంతా చేస్తున్నారని చెప్పారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చడంలో శ్రద్ధ లేదని, ఓ వైపు యూరియా లేక రైతులు తల్లడిల్లుతున్నా పట్టించుకోరని, స్కాంలు ,ఢిల్లీకి సూట్ కేసులు పంపడం, వీళ్ళ జేబులు నింపుకోవడం జరుగుతుందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిసారి కేసులు, నోటీసులు అంటూ హడావుడి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అంతటా జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా చేసిందేమీ లేదని, ప్రాణాన్ని లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపి రాష్ట్రాన్ని సాధించారని, తొమ్మిదిన్నర -మిగతా4లో..

# గద్వాలలో బీఆర్ఎస్ నిరసన గర్జన

**కేసీఆర్‌కు సిట్ విచారణపై బైక్ ర్యాలీ**

**గద్వాల ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణకు వ్యతిరేకంగా గద్వాల లో భారీ బైక్ ర్యాలీ తో నిరసన తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పై నిరసన వ్యక్తం చేస్తూ నిర్వహించిన బైక్ ర్యాలీ గద్వాల పట్టణ ప్రధాన వీధుల గుండా గులాబీ మయం అయింది. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలో కేసీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులకు, సిట్ విచారణకు వ్యతిరేకంగా ధరూర్ మెట్ట నుంచి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, భారీ బైక్ ర్యాలీతో నిరసన తెలిపి, సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, కోటేష్, జనార్ధన్ రెడ్డి, రెహమాన్, శ్రీనివాస్ రెడ్డి, అంగడి బసవరాజ్, బీచుపల్లి, సురేష్, నరసింహులు, మోనేష్, పులిపాటి వెంకటేష్, జగదీష్, చంటి, రాము యాదవ్, మోహన్, భాస్కర్ యాదవ్, తిమ్మప్ప గౌడ్, ఎండి మాజ్, అనిల్ కుమార్, రంజిత్ కుమార్, గౌతం, సూరి, మహేష్, వీరేష్ గౌడ్, హరి, చిరంజీవి, అంజి, చిన్నరాముడు, పరుశరాములు, కృష్ణ, శేఖర్, హరి, మోలాలి, మల్లి, కరుణాకర్, రాజేష్, శ్రీనివాసులు, మహేందర్, రాము పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఆంజనేయులు గౌడ్, బాసు హనుమంతు నాయుడు, కేశవ్, పార్టీ శ్రేణులు



ఇంటింటి ప్రచారంలో తూడి మేఘారెడ్డి

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే

**22 వ ,6వ వార్డులల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్**

**అశేషంగా తరలివచ్చిన జనవాహిని**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** పుర ఎన్నికలను పురస్కరించు కుని ఆదివారం వనపర్తి పట్టణంలోని 22వ వార్డు, 6వ వార్డుల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్నింగ్ వర్క్ చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి తమ వార్డు కు వచ్చిన ఎమ్మెల్యేకు ఆయా వార్డులలోని మహిళలు, పెద్దలు యువకులు డప్పు వాయిద్యాలతో, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించి 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చీర్ల సత్యం ని, 6వ వార్డులోనూ హస్తం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్స్ ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్ లో ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

# కెసిఆర్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

- మహబూబ్‌నగర్ లో నిరసన ర్యాలీలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:** ఫోన్ టాంపరింగ్ కేసు విచారణ లో సీట్ అధికారులు చట్టవిరుద్ధం, రాజ్యాంగ వ్యతిరేకంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ -మిగతా4లో..

# రోజుకు రూ.2లక్షలు !?

- అక్రమ ఇసుక అసలు సూత్రధారులు ఎవరు..?
- పాత్రధారులు ఎవరు?
- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇతర ప్రాంతాలకు దర్జాగా రవాణా
- పట్టించుకునే వారేరీ ?



**జడ్చర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు లేకుండా పోయింది. రాత్రి, పగలు తేడా లేకుండా అనుమతుల పేరుతో అడ్డగోలుగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. నియోజకవర్గంలోని కొత్తపల్లి నుంచి ప్రస్తుతం ఇసుక రవాణా చేస్తూ దర్జాగా దండుకుంటున్నారు. ఒకరోజు ఆపి.. రెండు రోజులు నడిపి.. మూడు పువ్వులు ఆరు కాయలుగా ఇసుక రవాణా కొనసాగుతున్నది.

**అందరికీ ముడుపులు..**

ఇసుక అక్రమ రవాణా కు ఎక్కడ ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు అంతా సెట్ చేసుకుంటున్నారు. అటు రెవెన్యూ ఇటు పోలీస్ శాఖ అనే కాదు రాజకీయ నాయకుల అండ కూడా పుష్కలంగా ఉండాలని ముడుపులు ముట్టచెబుతూ టిప్పర్లలో ఇసుకను దోచేస్తున్నారు. ముఖ్యంగా జడ్చర్ల నియోజకవర్గం చెందిన ఓ నేతకు ఇసుక నడిచినన్ని రోజులు రోజుకు రూ. రెండు లక్షల చొప్పున ముట్ట చెబుతున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. అయితే మరి ఎవరు ఆ నేత డబ్బులు ఎవరు ఇస్తున్నారు వారికి అనేది తెలియాల్సి ఉన్నది. అనుమతి లేకుండా, వే బిల్లు అసలే తీసుకోకుండా ఒక్కో టిప్పర్‌లో 30 టన్నులకు పైగా ఇసుకను రవాణా చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొత్తపల్లి వద్ద ఇసుకను రవాణా చేసేందుకు అనుమతి తీసుకొని ఒక టిప్పర్ ఇందిరమ్మ ఇండ్లకు వాడితే 9 టిప్పర్లు బయటి పనులకు ఇతర ప్రాంతాలకు హైదరాబాద్ లాంటి నగరాలకు కూడా తరలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఒక్కో టిప్పర్ ఇసుక 40వేలకు పైగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ యంత్రాంగం స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నారాయణపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా ఎస్పీ డా. వినీత్ తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలను గుర్తించడంతో పాటు కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, హోటళ్లు, పరిశ్రమలు, రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి రక్షించడం జరుగుతోందన్నారు. ఈ సారి నిర్వహించిన ఆపరేషన్‌లో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించి మొత్తం 71 మంది బాల కార్మికులను విముక్తి చేసినట్లు తెలిపారు. వీరిలో 51 మంది బాలురు, 20 మంది బాలికలు ఉండగా, 36 మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నట్లు వెల్లడించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై మొత్తం 36 కేసులు నమోదు చేసినట్లు, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విముక్తి చేసిన పిల్లలు, వారి తల్లిదండ్రులకు బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యతపై కౌన్సిలింగ్ ఇచ్చి, పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, హెల్త్ శాఖలు తదితర విభాగాల సమన్వయంతో నిర్వహించబడిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలల రక్షణ మనందరి బాధ్యత అని, ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నా, తప్పిపోయిన లేదా వదిలివేయబడిన పిల్లలు కనిపించినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాల కార్మికులను నియమించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో పిల్లలను రక్షిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డా. వినీత్

# 30డివిజన్లలో బిజెపి జెండా ఎగరవేద్దాం

- మేయర్ పీఠాన్ని దక్కించుకుందాం
- కేంద్రం నిధులతోనే అభివృద్ధి సాధ్యం
- ప్రజలకు కేంద్ర పథకాలను వివరించాలి
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపు

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో 30కి పైగా డివిజన్లలో బిజెపి గెలిపించుకొని మేయర్ పీఠంపై బీజేపీ జెండా ఎగురవేద్దామని ఎంపీ డీకే అరుణ -మిగతా4లో..



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## వేదవ్యాస్ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం

**నవాబుపేట,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ వేదవ్యాస్ ఆయుర్వేద హాస్పిటల్ వారి సౌజన్యంతో జీకే ట్రస్ట్ నవాబుపేట ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీలో ఆదివారం ఉదయం నిష్ణాతులైన డా. స్నేహకులకర్ణి బిఏ ఎమ్మెస్ ఆయుర్వేద హాస్పిటల్ కోపౌండర్ రాఘవేందర్, డాక్టర్ల సమక్షంలో గ్రామస్తులు సంతకు వచ్చిన ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వీరు అందించిన వైద్య సేవలు షుగరు, కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్, సయాటికా, నడుము నొప్పులు, మైగ్రేన్, థైరాయిడ్, చర్మవ్యాధులు, పక్షవాతం, నరాల వ్యాధులు, పైల్స్, ఎముకలు సంబంధించిన వ్యాధులకు వైద్యం అందించి రఘులకు కావలసిన మందులు అందజేశారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన జెకె ట్రస్ట్ సభ్యులకు, సర్పంచి గీతారాణికి గ్రామస్తులు వేదవ్యాస్ ఆయుర్వేద హాస్పిటల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



వైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

## తిర్మలాపూర్ హనుమాన్ దేవాలయ కమిటీ ఎన్నిక

**రాజాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** తిర్మలాపూర్ గ్రామ శ్రీ హనుమాన్ దేవాలయ నూతన కమిటీని గ్రామ పెద్దలు, జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, ఉప సర్పంచ్ మంత్రి రామచంద్ర, పోలేపల్లి యాదయ్య, ఎన్.పుల్లారెడ్డి, చుక్క మల్లయ్య, జగదీశ్వర్, ఎన్నం రామకృష్ణ గౌడ్, భూత్పూర్ వెంకటరెడ్డి తదితర పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా మలగల భీమయ్య, వైస్ చైర్మన్ పెరుమాళ్ళ నర్సింహులు, కోశాధికారిగా ఎన్నం శంకర్ గుప్తా, కమిటీ సభ్యులు చుక్క నర్సిములు, శేరి నారాయణ రెడ్డి, గుర్రంకాడి రాజు, సాకలి నర్సింహులు, కాలాల్ రాధాకృష్ణ గౌడ్ లను ఎన్నుకున్నారు. ముందుగా ఆలయం నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేసిన పాత కమిటీ సభ్యులు పుల్లారెడ్డి, మల్లయ్య, జగదీశ్వర్, రామకృష్ణ గౌడ్,బాలయ్య లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, చంద్రయ్య, నర్సింలు, యాదగిరి, శ్రీనివాస్, యాదగిరి, శ్రీనివాస్, కృష్ణ, సత్యం, చంద్రయ్య,శంకర్ నాయక్, రెడ్యానాయక్, బ్.అనిల్, నర్సింహా, నారాయణ, విజయ్, వెంకటయ్య, నర్సింగ్ రావ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ దేవాలయ నూతన కమిటిని ఎన్నుకున్న దృశ్యం

## శివనామస్మరణతోనే ముక్తికి మార్గం

**నారాయణ పేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో వైభవంగా పల్లకి-కలశం ఊరేగింపు శివనామస్మరణమే సృష్టికి మూలమైన బీజాక్షరమని, శివదీక్ష మహాశక్తివంతమైందని, స్వామివారి దీక్ష స్వీకరించిన ప్రతి భక్తుడి జన్మ సార్థకమవుతుందని సీనియర్ మాలధారణ గురుస్వామి గౌరిశంకర్ అన్నారు. ఆదివారం గౌరిశంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శివలింగేశ్వర దేవాలయం నుండి కలశం-పల్లకి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. భజన సంకీర్తనలు, నందికోలు ఆటలు, ఖడ్గవిన్యాసాలు, మహిళల మంగళహారతులతో ఊరేగింపు గాంధీనగర్ లింగయ్యదేవాలయం వరకు సాగింది. అనంతరం క్యాతనపల్లి వీరభద్రేశ్వరస్వామి దేవాలయ అర్చకులు శివకుమార్ మంత్రోచ్చారణల మధ్య సుమారు మూడుగంటలపాటు శరణఘోషలు, భక్తిగీతాల మధ్య రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు, 12 మెట్ల పడిపూజను ఘనంగా నిర్వహించారు. తదుపరి నైవేద్యం, మహామంగళహారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, గురుస్వాములు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



కలశం, పల్లకి ఊరేగింపు నిర్వహిస్తున్న శివస్వాములు, భక్తులు

## లక్షా ఐదు వేలు పలికిన మునిరంగస్వామి టెంకాయల టెండర్

**లడ్డు ప్రసాదాలు రూ.61వేలు,తైబజార్ రూ.32వేలు**

**భూత్పూర్,జనవరి 1,ప్రభాతవార్త :** ఫిబ్రవరి 6నుంచి 12వరకు వారం రోజుల పాటు జరిగే భూత్పూర్ మునిరంగ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయ ప్రాంగణంలో టెంకాయలు, లడ్డు ప్రసాదాలు,తైబజార్‌లకు వేలం నిర్వహించారు. టెంకాయల వేలంపాటలో మహబూబ్‌నగర్ వీరన్నపేట్‌కు చెందిన సి రాజు రు.లక్షా ఐదు వేలకు పాడి దక్కించుకున్నారు. లడ్డూ,పులిహోర విక్రయాల టెండర్‌ను కేశవులు రు.61వేలకు దక్కించుకున్నారు. ఇదేవిధంగా జాతర తైబజార్‌ను గతేడాది టెండర్ గుత్తేదారు తిమ్మప్ప రు.32వేలకు పాడి తిరిగి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో గొడుదు హోటల్ నారాయణ,కోట్ల రమాదేవి,గొడుగు వేణుగోపాల్‌తో పాటు మహిళా సంఘం సభ్యురాలు అనుప అనురాధ,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.వేలంను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌లతో పాటు కమిటీ మాజీ చైర్మన్ గడ్డం ఎల్లప్ప ఇతర నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య,పులగుర్ల యాదయ్య,లాలూ నాయక్,గడ్డం సాయిప్రసాద్,మొహ్మద్ సాధిక్,గడ్డం పోషయ్య,దొబ్బలి శ్రీశైలం,బజారు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్ మునిరంగస్వామి ఆలయంలో వేలం నిర్వహిస్తున్న దృశ్యం

## రుద్రారం గ్రామ వీధి కుక్కలకు అంతు చిక్కని రోగం

**సమీప కోళ్ల ఫారంలో చనిపోయిన కోళ్లను**

**తిన్నందుకే అనే అనుమానాలు , బెంబేలెత్తుతున్న గ్రామస్తులు**

**నవాబుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** గ్రామంలోని వీధి కుక్కలకు అంతుచిక్కని రోగం సోకింది. మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఏ వీధికి వెళ్లినా కుక్కల కు చర్మం ఊడిపోయి, నల్లని, ఎర్రని మచ్చలతో భయానకంగా దర్శనమిస్తున్నాయి. దద్దుర్లు లేచి దురదతో ఏర్పడిన పుండ్లు నీరు కారడంతో ఈగలు, దోమలు వాలుతున్నాయి. చనిపోయిన కోళ్ల వ్యర్థాలు తిని వాటి నుంచి వచ్చే వ్యర్థాలు తిన్న శునకాలకు ఎక్జామిన్ ధర్మటీసీస్ వ్యాధి సోకుతోందని పశు వైద్యులు పేర్కొంటున్నారు. ఈ వ్యాధి సోకిన కుక్కలు ఇళ్లలోకి రావడంతో మనుషులకు సైతం సోకే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. దీంతో రుద్రారం గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఆఖరికి ఇండ్లలో పెంచుకున్న కుక్కలకు కూడా ఈ వ్యాధి సోకిందని జంతు ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని లేదా వ్యాధి సోకిన కుక్కల్ని ఎక్కడికైనా తరలించాలని కోరుతున్నారు. అయితే గ్రామస్తులు కొందరు సమీపంలోని కారుకొండ గేటు దగ్గర ఉన్న కోళ్ల ఫారం లో చనిపోయిన కోళ్లను కుళ్ళిన వ్యర్థాలను వీధి కుక్కలు తిని ఇలా గ్రామంలోని కుక్కలు రోగాల బారిన పడుతున్నాయని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో కుక్కలకు ,ఊర్లో ఉన్న ప్రతి ఒక్క కుక్కకు ఈ వ్యాధి సోకి పెరిగి పోవడం ఒక సమస్య అయితే ప్రస్తుతం పిచ్చికుక్కలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్రామాల్లో పిచ్చిపట్టిన కుక్కలు సంచరిస్తున్నాయని ఎప్పుడు ఎలాంటి ప్రాణహాని జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వింత రోగంతో బాధపడుతున్న వీధి కుక్కలు

# హామీలు అమలు చేయలేక కక్ష సాధింపు చర్యలు

**ఆత్మకూర్ ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత శాసన సభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక కలయాపన చేసేందుకు సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు తదితరులు తీవ్రస్థాయిలో గజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై ప్రత్యేక సిట్ వేయించి ఫోన్ టాపింగ్ కేసు విషయంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రశ్నించిన గొంతుకలపై దాడి చేయడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ చేతిలో కీలు బొమ్మగా ఉన్నటువంటి సిట్ వేయించి ప్రతిపక్ష నేతల గొంతు నొక్కడం ప్రభుత్వం పనిగా పెట్టుకుందని వారు ఆరోపించారు. ఆరుగ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టడమే కాకుండా ప్రస్తుత మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు అందజేయడమే కాకుండా విచారణ పేరుతో కత్తి సాధింపు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నాయకులకు త్వరలో జరగడం మున్సిపల్ ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఇప్పటికే రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబితేనే ప్రభుత్వం దిగివస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేశ్వర్, రియాజ్ అలీ, కొత్తబోయే శేఖర్, జానకి రాములు, సోంబాబు, ఆంజనేయులు, రమేష్, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు

### కెసిఆర్‌పై రాజకీయ వేధింపులు నిలిపివేయాలి

**మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ**

**కోయిలకొండ ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై రాజకీయ వేధింపులు వెంటనే నిలిపివేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి కృష్ణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిలకొండలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి కృష్ణ, పలువురు పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల దృష్టి మళ్లించడానికి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై కక్షపూరితంగా రాజకీయ వేదింపులకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో టిఆర్ఎస్ పార్టీ దే అధికారం అని ఆయన అన్నారు.అనంతరం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి కృష్ణ, పార్టీ ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ను, డైరీని ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు పార్టీ మోదీపూర్ రవి, భీమ్ రెడ్డి, సంఘనోనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య యాదవ్, రాజ వర్ధన్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి,మాజీసర్పంచ్ గుమ్మడి రాజకుమార్,ఉబ్బడి తండా సర్పంచ్ హరిసింగ్‌నాయక్,కుమ్మరిరాజు,పానుగంటి నగేష్, ఆంజనేయులు,సత్యం,నరసింహులు, జమాల్ పూర్ కృష్ణయ్య గౌడ్, కటారి శివగౌడ్, సోహెల్, నరేష్, మాధవులు, శివ, పులి నరసింహులు, రవి, డి రాములు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు

### బిఆర్ఎస్ బైక్ ర్యాలీతో దద్దరిల్లిన పేట

**రేవంత్ రెడ్డి ఫోటో దహనం చేస్తూ నిరసన**

**నారాయణపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం నారాయణపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల పరిశీలకుడు, జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నాయకత్వం వహించారు. సింగారం చౌరస్తాలోని జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన పురవీధుల మీదుగా సాగుతూ సత్యనారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపులో భాగమని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలపై అనవసరంగా కేసులు నమోదు చేస్తే పార్టీ తరఫున ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు ప్రత్యామ్నాయంగా కోడి తలకాయ అమర్చి దహనం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కెసిఆర్ సిట్ విచారణకు వ్యతిరేకంగా మండల కేంద్రములో

**అంతరాష్ట్ర రహదారిపై నిరసన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**కెటిదొడ్డి ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం కె.టి.దొడ్డి మండల కేంద్రము లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై రాజకీయ వేధింపులకు మరియు సిట్ విచారణ వ్యతిరేకంగా కెటిఆర్ పిలుపు మేరకు గద్వాల బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు అంతరాష్ట్ర రహదారిపై కె.టి.దొడ్డి మండల కేంద్రము లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బి ఆర్ యస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ నాయకులు కె.సురేష్,నక్కరవి ,ద్యావర నర్సింహులు, బి.హరికృష్ణ, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



నిరసన తెలుపుతున్నా బీఆర్ఎస్ పార్టీ నాయకులు


## మునిరంగస్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా నవీన్‌గౌడ్

**భూత్పూర్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో వెలిసిన హరిమాయల దేవుడు శ్రీమునిరంగస్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.కమిటీ గౌరవ సలహాదారులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మాజీ కౌన్సిలర్ గడ్డం నాగమ్మలు,నూతన చైర్మన్‌గా భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా బోరింగ్ నర్సింహులు,ఉపాధ్యక్షులుగా చీపుర్ల భీంసేన్,బజార్ పరుశురాం(బాబు),మాలవిఠల్‌దాస్ వెంకటేష్‌లు,సహాయ కార్యదర్శిగా మండి వెంకటయ్య,సంయుక్త కార్యదర్శులుగా మండి అంజి,దొబ్బలి నాగరాజు,సాంస్కృతిక కార్యదర్శిగా గడ్డం భీమస్వామి,ప్రచార కార్యదర్శిగా వి రమేష్,కమిటీ సభ్యులుగా వి శంకరయ్య,గడ్డం రాములు,గడ్డం పోషయ్య,గడ్డం యాదయ్య,గడ్డం సాయి ప్రసాద్,గడ్డం ఎల్లప్ప,గడ్డం శ్రీనివాసులు, చీపుర్ల తిరుపతయ్య,పులగుర్ల మల్లేష్,దొబ్బలి రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### మునిరంగస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తా :

**నూతన చైర్మన్ లిక్కి నవీన్‌గౌడ్**

దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌తో చర్చించి భూత్పూర్ మునిరంగ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని ఆలయ కమిటీ నూతన చైర్మన్ లిక్కి నవీన్‌గౌడ్ అన్నారు.ముడా చైర్మన్ పదవీని చేపట్టిన అనంతరం దేవాలయ కమిటీ అభివృద్ధి కోసం రు.10లక్షలు నిధులు కేటాయించి ఆలయానికి నిధులు సమకూర్చేందుకు షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించి నెలా నెలా ఆలయానికి ఆదాయాన్ని కలుగజేసేందుకు కృషిచేస్తానని నవీన్‌గౌడ్ హామీ ఇచ్చారు.ఆలయానికి ప్రహరీ,ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు టైల్స్‌నేర్పాటు చేస్తానని నవీన్‌గౌడ్ హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గడ్డం యాదయ్య,గడ్డం సాయి ప్రసాద్(నాల్గొవార్డు కాంగ్రెస్ అభ్యర్థి),పులగుర్ల మల్లేష్, కమిటీ మాజీ చైర్మన్ గడ్డం ఎల్లప్ప గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కమిటీ అధ్యక్ష,కార్యదర్శుల్ని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు పులగుర్ల మల్లేష్

## కేసీఆర్‌కు సిట్ నోటీసులపై తీవ్ర ఆగ్రహం

**కేటీఆర్ ఆదేశాల మేరకు ధన్వాడలో బిఆర్ఎస్ నిరసన ర్యాలీ**

**ధన్వాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉద్యమనేత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)లకు కక్షపూరితంగా సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధన్వాడ మండల కేంద్రంలో భారీగా ఆందోళన నిర్వహించారు.ఈనోటీసులు కేవలం రాజకీయ ప్రతీకారంతోనే ఇచ్చారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ధన్వాడ సంతబజార్ నుంచి బస్టాండ్ వరకు బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి, అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజాగ్రహాన్ని తప్పించుకునేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్నది కక్ష రాజకీయాలు, వేదింపుల రాజకీయాలేనని, ఏదో ఒక విచారణ పేరిట కాలాయాపన చేసి, ఐదేళ్లు గడిపేందుకు సిట్ విచారణ పేరుతో 65 ఏండ్ల కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌పై బురద జల్లేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రలు చేస్తోందని, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతోందని, ఆలోచన లేని నిర్ణయాలు, ఆవేశపూరిత వ్యాఖ్యలు, మోసపూరిత వాగ్దానాలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో ముంచుతాయని హెచ్చ రించారు. రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ధన్వాడ మండ లానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,యువకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు



ర్యాలీలో పాల్గొని నిరసన తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం



వేదమంత్రాలతో స్వామివారి కళ్యాణం

**మల్దకల్ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు రమేష్ రవి ప్రద్యుమ్న వేద మంత్రాలతో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణాన్ని జరిపించిన దాతలు శేషంపల్లి శశిధర్ రెడ్డి దంపతులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించగా వారికి స్వామి వారి శేష వస్త్రంతో ఆలయ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## కంసాన్‌పల్లిలో పాదపూజ కార్యక్రమం

**ధన్వాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని కంసాన్ పల్లి గ్రామంలో విద్యానంద మానస గల వెంకన్న గౌడ్ పాదపూజ కార్యక్రమం కురువ నాగప్ప నివాసం సమీపంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు-శిష్య పరంపరను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి భక్తులు స్వామివారికి పాదపూజ చేశారు.ఈ కార్యక్రమంలో గురు శిష్య బృందానికి చెందిన బి. వెంకటన్న, కురువ పెద్దమల్లప్ప, కురువ చిన్న ఎల్లయ్య, కురువ సిద్ధిరాములు, లింగంపల్లి చిన్న హనుమంతు, నిడుగుర్తి లక్ష్మన్నతో పాటు పలువురు గురు శిష్యులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.

## రెడ్డి అనుబంధ మహోత్సవానికి పాలమూరు రెడ్డి సేవా సమితి



రెడ్డి అనుబంధ మహోత్సవంలో పాలమూరు రెడ్డి సేవా సమితి సభ్యులు


**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతి పట్టణంలో ఆర్‌పిఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రెడ్డి అనుబంధ మహోత్సవం కార్యక్రమంలో పాలమూరు రెడ్డి సేవ సమితి హాజరయ్యారు. ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి , ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి యన్. సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, మహిళలు నర్మదా దేవి, వరలక్ష్మి ్మ, ఉమాదేవి ఈ సందర్భంగా బిఎంఆర్‌జిఎఫ్ అధ్యక్షురాలు సుమతి రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.

# లింగంపల్లిలో మైనింగ్ పేలుళ్ల మోత

### భయాందోళనలో గ్రామస్తులు

**నవాబుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో అక్రమ అనుమతి లేని మైనింగ్ బ్లాస్టింగ్‌లు సాగుతున్నాయి. గ్రామ శివారులోని కూతవేటు దూరంలో నేలను చదును చేసే క్రమంలో ఎక్స్ ప్లోజింగ్ పదార్థాలు వాడుతూ రాళ్లను, పెద్ద పెద్ద బండలను బాంబులతో బద్దలు కొడుతున్నారు. అంతేకాకుండా యంత్రాలతో నేలను లోతుగా త్రవ్వించి బాంబులతో బద్ధలైన బండరాళ్లను అందులోనే వేసి ఎవరికీ అనుమానాలు రాకుండా కప్పిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. గత కొన్ని వారాలుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా పనులు జరిపిస్తున్నారని సమాచారం. బండరాళ్లను బ్లాస్ట్ చెయ్యాలంటే సంబంధిత అధికారుల నుంచి ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. కానీ అవేమీ లెక్కచేయకుండా జిలిటెన్ స్టిక్స్‌తో బండలను పగులగొడుతూ అధికారుల కళ్లుగప్పి ఇష్టానుసారంగా సంబంధిత వ్యక్తులు వ్యవహరిస్తున్నారు. గత నెల రోజుల క్రితం నుంచి ఇప్పటికీ జిలేటిన్ స్టిక్స్ వాడుతున్నారని సమాచారం.





పేలుళ్లకు పాల్పడుతున్న మైనింగ్ అధికారులు

# మున్సిపల్ ఎన్నికలవేళ టిఆర్ఎస్ పార్టీకి భారీషాక్

**అమరచింత ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలవేళ టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగి లింది. అమరచింత మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమేష్ ముదిరాజ్ తోపాటు నిస్సార్, భరత్ కలిసి ఆదివారం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు, వాకిటి శ్రీహరి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర పశు సమర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అని రమేష్ ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



కండువా కప్పి పార్టీలకు ఆహ్వానిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

### కళాకారులను ప్రోత్సహిద్దాం..

# వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీద్దాం..

### ఒగ్గు కళాకారుడు శివరాజ్‌ను అభినందించిన సుజయ్ చంద్రా రెడ్డి

**రాజాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకారులను ప్రోత్సహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుచర్కల్ గ్రామానికిచెందిన సుజయ్ చంద్రారెడ్డి అన్నారు. గ్రామకీర్తిని ఢిల్లీ వరకు చాటి చెప్పిన ఒగ్గు కళాకారుడు శివరాజ్ ఎంతోమందికి ఆదర్శమని, దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఒగ్గు కళాకారుడు ప్రదర్శించిన నృత్యం అద్భుతమని సుజయ్ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఈ మేరకు కొల్లూర్ శివ రాజాతో పాటు రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన కుమ్మరి దేవేష్‌ను కుచ్చరకల్ గ్రామస్తుల సమక్షంలో సుజయ్ రెడ్డి, గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నతమైనటువంటి శిఖరాలకు చేరుకుని గ్రామానికి, మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సుజయ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఒగ్గు కళాకారుడు శివరాజ్‌ను అభినందిస్తున్న సుజయ్ చంద్రా రెడ్డి

# కొల్లంపల్లి-పాతపల్లి రోడ్డు పనులకు భూమిపూజ

### గ్రామాల అభివృద్ధికి కీలక ముందడుగు

**ధన్వాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కొల్లంపల్లి నర్సరీ-కొండ వీరన్న-నారాయణపేట రోడ్డు నుంచి పాతపల్లి ధన్వాడ బీటు రోడ్డు వరకు రోడ్డు పనులకు నారాయణపేట ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి చొరవతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాధవ రెడ్డి ప్రారంభించి, జేసీబీ స్టార్ట్ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. కొండ బసవరాజ్ కుమారుడు విజయ్ సౌకర్యార్థం ఈ రోడ్డు పనులు చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో పాతపల్లి గ్రామ సర్పంచ్ (సీపీఐ ఎంఎల్ మాస్ లైన్) టెరప్ప, మాజీ సర్పంచ్ జీ. కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎం. తిమ్మయ్య, బండ తిమ్మన్న, కే. కథలప్ప, జీ. నరసింహ, జీ. రాములు, కొల్లంపల్లి మూకప్ప, తిరుమలయ్య, కొండన్న, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

# ఘనంగా సుదర్శన హోమం..

**వంగూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతి మాసములో పౌర్ణమి రోజు శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన హోమం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త చిలికేశ్వరం రాజన్న స్వామి పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆదివారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య భక్త సందోహంతో కన్నుల పండుగగా నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సుదర్శన హోమం కార్యక్రమములో గ్రామ పెద్దలు ప్రముఖులు, ప్రజలు ఈ దివ్యసంకల్ప కార్యక్రమములో పాల్గొని తిలకించి నరసింహస్వామి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అదే రోజు రాత్రి8:00 గంటలకు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుదర్శన హోమం తిలకించేందుకు తరలివచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త రాజన్న స్వామి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సుదర్శన హోమం నిర్వహిస్తున్న దృశ్యం

# సమస్యలను పరిష్కరించేవిధమే నా ధ్యేయం

**అలంపూర్ జనవరి 1, ప్రభాతవార్త :** కారు గుర్తుకు ఓటు వేసి ఐజా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని టిఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. ఆదివారం రోజు 8వ వార్డులో మాల నరసింహులు అభ్యర్థి, ఐజ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ గా నరసింహులు గెలిపిస్తే భరత్ నగర్ అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అని ఓటర్లను కోరారు. అన్ని విధాల భరత్ నగర్ ను అభివృద్ధి చేసి తీరుస్తానని టిఆర్ఎస్ అభ్యర్థి తెలిపారు. భరత్ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలతో కూడుకున్న వి ఉన్నాయని అట్టి సమస్యలన్నీ పరిష్కరించే విధంగా ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. భరత్ నగర్ కాలనీలోని ప్రధానంగా సిసి రోడ్లు విద్యుత్ స్తంభాలు డ్రైనేజీల సమస్య అధికంగా ఉందని చేసి తీరుతానని ప్రజలకు మాల నరసింహులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిఆర్ఎస్ నాయకులు

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై బిఆర్ఎస్ నిరసన

**నారాయణపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ శ్రేణులు ఊట్కూర్ చెక్‌పోస్ట్ వద్ద ప్లకార్డులతో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు చింతాన్‌పల్లి ఆనంద్ రెడ్డి, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కోరం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపులో భాగమని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నాయకుడిపై రాజకీయ వేధింపులు చేయడం తగదని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు అసత్యమని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలు కొనసాగితే బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన తిమ్మయ్య, ఇబాదూర్ రెహమాన్, షేక్ సమీ, వడ్ల గంగాధర్ చారి, రహీం, మునీర్, ఇర్ఫాన్, అంజి, బలరాం, అశోక్, శ్రీకాంత్, సురేష్, భాస్కర్ రెడ్డి, రామ్‌రెడ్డి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

### కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన తెలిపిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

**కృష్ణ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ విచారణకు రావాలంటూ సిట్ నోటిసులు ఇచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సిట్ విచారణకు వ్యతిరేకంగా ఆదివారం తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ టై రోడ్డులో జాతీయ రహదారి (167) పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి చూడగా, పోలీసులు దాని దాచి పెట్టడంతో ఆగ్రహం చెందిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశాడు. దిష్టిబొమ్మ ఇచ్చే వరకు లేచేదే లేదని పట్టుపట్టారు. దీంతో మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్ఐ ఎస్ఎం నవీద్ ఎంత ఆపే ప్రయత్నం చేసినా వినలేదు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ లాంటి వ్యక్తి లేకపోతే తెలంగాణా వచ్చేదే కాదని, ఇలాంటి వ్యక్తిని గౌరవించేది మాని కాంగ్రెస్ పార్టీ లేనిపోని సిట్ విచారణతో రాజకీయంగా దెబ్బ తీయాలని చూస్తే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక, ప్రజల మనస్సును పక్కదోవ పట్టిస్తున్నాడని, ఎక్కడ ప్రశ్నిస్తారోనని కేసీఆర్, హరీశ్ రావు, కెటిఆర్‌లపై సిట్ విచారణ అంటూ వేధిస్తున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తున్నదని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే రోడ్డు పై పడుకోవడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అనంతరం మరొక్క దిష్టిబొమ్మను తెచ్చి దగ్ధం చేయడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పెట్రోల్ డబ్బ తెచ్చే సమయంలో దాని ఆపాలని పోలీసులు ప్రయత్నలు చేస్తుండగా, తోపులాటలో పెట్రోల్ మాగనూరు ఎస్ఐ అశోక్ బాబు ముఖం, వంటిపై పడగా, మిగిలిన పెట్రోల్ తో బీఆర్ఎస్ నాయకులు సిఎం దిష్టిబొమ్మని దహనం చేశారు. జాతీయ రహదారి పై సాగిన నిరసనలో భాగంగా పోలీసులు వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజుల ఆసిరెడ్డి, నాయకులు శివరాజ్‌పాటిల్, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వై శివప్ప, అంబ్రిష్, రామకృష్ణ, తిప్పయ్య, సర్పంచ్ మోనేష్, మాజీ ఎంపిటిసి అబ్దుల్ ఖాదర్, మండల నాయకులు నరసింహ రెడ్డి, మహేష్, శంకర్‌నాయక్, మ్యకల్ భీమ్, సంతోష, సురేష్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

### అరాచక పాలనకు నిదర్శనం...

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**వంగూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వా వైఖరికి ఆదివారం వంగూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహగౌడ్ హాజరయ్యారు. మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రావు, మంద రాజేందర్ రెడ్డి, అక్కి ఎల్లగౌడ్ ఆధ్వర్యంలో నల్ల గుడ్డలు కట్టుకొని మౌన ప్రదక్షణ చేసి ధర్నా, నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన కూడా ఎన్నికలసమయంలో ఇచ్చినహామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేసేందుకే కేసీఆర్‌పై కుట్రలు పన్ని వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రలో మానుకోకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీపతిరావు, పుల్లయ్య, భాస్కర్, సత్యం, సాయిలు, సైదులు, రామ్‌భీష్మ, శ్రీశైలం, నిరంజన్, మురళి, సుమన్, కృష్ణ, శివకుమార్‌తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**వెల్దండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌పై సిట్ పేరుతో కాంగ్రెస్‌ప్రభుత్వం వేధింపులకు గురిచేయడం ఏమాత్రం తగదని, వేధింపులకు గురిచేయడం సరి కాదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు, వెంకటయ్యగౌడ్, వెంకటేశ్వరరావు, నాగులునాయక్, శేఖర్ ముదిరాజ్, జోగయ్య, నిరంజన్, అశోక్, అంజానాయక్, లింగం ముదిరాజ్, యాదగిరి, ఆనంద్, ప్రసాద్, రాజు, శేఖర్‌తోపాటు తదితరులున్నారు.



రాస్తారోకోలో మాట్లాడుతున్న జూపల్లి భాస్కర్‌రావు

### రాజాపూర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం

**రాజాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని, ఎన్ని విచారణలైనా ఎదుర్కోవడానికి మాజీ సీఎం కెసిఆర్ సిద్ధంగా ఉన్నారని, విచారణలో సిట్ అధికారులకే కెసిఆర్ చుక్కలు చూపెడతారని రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక ముఖ్య కూడలిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్

# ప్రజల ఆశీర్వాదం ఆనందన్నకే..

### - ఆప్యాయతతో ఓటర్లను పలకరిస్తున్న బృంగి రత్నమాల, బృంగి ఆనంద్‌కుమార్‌లు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో నాయకులు తమ వార్డులలో గెలుపే లక్ష్యంగా ప్రజల వద్దకు వెళ్లి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపించాలని కోరుతున్నారు. అదే తరుణంలో పట్టణంలోని 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా బలపరిచిన బృంగి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్, 13వ వార్డులో బృంగి ఆనంద్‌కుమార్‌లు తమ ప్రచారాలను విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఓటర్ల వద్దకు వెళ్లి ప్రేమ, ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజల మన్ననులను పొందుతూ ప్రత్యర్థ అభ్యర్థులపై గెలిచేందుకు వినూత్న రీతిలో ప్రతాచారాలు కొనసాగిస్తున్నారు. గతంలో బృంగి ఆనంద్‌కుమార్ కల్వకుర్తి పట్టణ ప్రజలకు చేసిన సేవలు, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నేనున్నానని కల్పించిన భరోసా నేటి ఎన్నికలలో గెలుపుకు దోహదపడే విధంగా వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా తమదైన శైలిలో కార్యకర్తల సమూహం ఓటర్ల అభిమానం కూడగట్టుకొని ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే కల్వకుర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి పరిచి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని మీలో ఒకడినై మీతో ఉంటానని ఓటర్లకు విన్నవిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆదివారం పట్టణంలోని 07వ వార్డు, 13వ వార్డులతో పాటు బృంగి ఆనంద్‌కుమార్ పలు వార్డుల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్ధతుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రచార శైలిలో తనదైన మార్క్‌ను కనబరుస్తున్నారు.



13వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బృంగి ఆనంద్‌కుమార్

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

ముందస్తు అనుమతి లేని ర్యాలీలు, సభలకు పూర్తి నిషేధం

జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం ఎస్పీ

ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలు పూర్తిగా నిషేధం

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

**వనపర్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా ఫిబ్రవరి 01 నుంచి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటులేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయి. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయి.. అందరూ తప్పని సరిగా పాటించాలని హెచ్చరించారు. ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందండి. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయి. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్పీ తెలిపారు.



ఎస్పీ సునీత రెడ్డి (ఫైల్)

# దేవరకద్ర మున్సిపాలిటీ 12 వార్డులకు బి ఫామ్‌లు

### దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్...

**దేవరకద్ర, ఫిబ్రవరి1ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దేవరకద్ర మున్సిపాలిటీ 12 వార్డులకు చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు దేవరకద్ర మున్సిపాలిటీ నాయకుల సమక్షంలో బీఫాంలు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరా జ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా 12 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీలోని 12 కు 12 స్థానాలు గెలుచుకొని దేవరకద్ర మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని 12 వార్డుల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి , కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఫారుక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థులకు బీఫామ్ అందజేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాస పత్రి సరస్వమ్మ అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని ఆదివారం శ్రీరామ గణేష్ యూత్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.31 వేలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మట్ట విష్ణు గౌడ్, మదన్ గౌడ్, రామకృష్ణ, శంకరయ్య, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, భరత్ గౌడ్, శివ గౌడ్, శేఖర్ గౌడ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# శ్రీశైలం బయలుదేరిన భక్తులు



శ్రీశైలం బయలుదేరుతున్న భక్తులు

**మాగనూర్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం శివయ్య భక్తులు శ్రీశైలం కు బయలుదేరారు. మాగనూర్ మండలంలోని పెగడబండ గ్రామానికి చెందిన 150 మంది భక్తులను అదే గ్రామానికి చెందిన నరసింహారెడ్డి తన సొంత ఖర్చులతో శ్రీశైలం కు తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతన ఉంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. గ్రామస్తులంతా కలిసి వెళ్లడం సంతోషాన్ని కలిగించిందన్నారు.

# కన్నుల పండువగా కళ్యాణోత్సవం



కళాణోత్సవంలో పాల్గొన్న జనంపల్లి శశికళ రెడ్డి

**రాజాపూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయ ధర్మకర్తలు దుష్యంత్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల్లో మండలంతో పాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మండలప్రజలు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్తలు కోరారు.

## సామాన్యులవైపు చూడని బడ్జెట్

**ధరల పెరుగుదలకు మరింత ఊతాన్ని ఇస్తుందన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు**

**గద్వాల ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్యుల వైపు కన్నెత్తి చూడలేదనీ, ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి అల్లాడుతున్న ప్రజలకు ఈ బడ్జెట్ తో మరింత పెరిగే ప్రమాదం ఉన్న దనీ జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ నిర్మలా సీతారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై సిపిఐ నాయ కులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారం,వెండి ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుంటుతున్న బడ్జెట్లో ప్రస్థావన లేదు. విద్య,వైద్య రంగానికి సరిపడనిధులు ఇవ్వలేదనీ, తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వలేదనీ, మొత్తం బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి అన్యాయం జరిగిందన్నారు. చిన్న సన్నకారు రైతుల ప్రయోజనాలు లేవనీ, ఈ బడ్జెట్ కార్పొరేట్ రంగాలకు ఊరటానిచ్చిందనీ, రక్షణ రంగానికి మాత్రమే పర్వాలేదనీ అనిపించారు. దక్షణ మధ్య రైల్వే రంగానికి సరైన ప్రాధాన్యత దక్కింటే బాగుండేదనీ అభిప్రాయ పడ్డారు. కొన్ని రకాల వస్తువుల ధరలు తగ్గినా ఎక్కువ శాంతం వస్తువులు వాటి ధరలు పెరిగే అవకాశం ఉందనీ వ్యక్తం చేశారు.

## సిట్ విచారణ ఉత్తదే..

(మొదటి పేజీ తరువాయి)

ఏండ్లు సీఎంగా తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలబెట్టారని ఎలాంటి మహోన్నత వ్యక్తి పై సిట్ విచారణకు నోటీసు ఇవ్వడం దుర్మార్గపు చర్య అన్నారు. పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వం చెప్పిన నివేదిక లో తెలంగాణ అభివృద్ధి చెందిందని చెప్పిందని మిషన్ కాకతీయ, కాళేశ్వరం ఫలితాల వల్లే, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందని పార్లమెంటు సాక్షి గా కేంద్రమే చెప్పింద న్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేయండని, ప్రజల్ని,పరిపాలన గాలికి వదిలేశారు.రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని పేర్కొన్నారు. ఇంకోసారి ఇటువంటి పనులు జరిగితే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందన్నారు. మరోకొత్త ఉద్యమం స్టార్ట్ అవుతుంది. ప్రజలందరూ మిమ్మల్ని తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు.

## కెసిఆర్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

**మహబూబ్‌నగర్ లో నిరసన ర్యాలీలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్**

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు.ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన నాయకుడు కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వం చూస్తుందని, హై కోర్ట్ నిబంధనల ప్రకారం ఎక్కడ ఉంటె అక్కడ విచారణ చేయాలి.పోలీసులు నిబంధన పక్కకు పెట్టి గోడకు నోటీసులు అంటించారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. అన్ని వర్గాల సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించిన కెసిఆర్ ను వేధింపులకు గురిచేయడం సరి కాదని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంకు కెసిఆర్ కు సంబంధం లేదన్నారు. రెండేండ్ల తరువాత మళ్ళీ వస్తాం..మీ తప్పుడు కేసులకు బెదిరింపులకు వెనక్కి తగ్గమని స్పష్టం చేశారు. కెసిఆర్‌ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండం అయితది..కేసులు..జైళ్లకు భయపడవద్దని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పుర ఎన్నికల పరిశీలకులు అలీ మస్కతి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనేయులు, రెహమాన్, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, మోసిన్ ఖాన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 30డివిజన్లలో బిజెపి జెండా ఎగరవేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు.మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ మర్లులో ఎన్నికల ప్రచార సమావేశంలో పాల్గొని కార్పొరేటర్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రవళిక శ్రీకర్ ను గెలిపించాలని కోరారు. ప్రచారానికి కేవలం ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. పార్లమెంట్ పరిధిలో 14 మున్సిపాలిటీలు,ఒక కార్పొరేషన్ ఉన్నాయని, అన్ని చోట్ల ప్రచారంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈనెల 9న మహబూబ్ నగర్ టౌన్ లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యకర్తల సమావేశానికి ఫిబ్రవరి 4న మధ్యాహ్నం 3గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వస్తున్నారని సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను పార్టీ శ్రేణులను కోరారు.అధ్యక్షులుగా ఎన్నికైన తర్వార తొలిసారి తెలంగాణకి వస్తున్నారని, అందులో మన మహబూబ్ నగర్‌కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతకు అవకాశం ఇవ్వాలని మోదీ సంకల్పమని, కేంద్రం నిధులతోనే పట్టణాల అభివృద్ధి జరుగుతుందన్నారు. మోదీ ప్రభుత్వం అందిస్తున్న.. పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి అమృత్ పథకం కింది పెద్ద ఎత్తున నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చాయని కేంద్రం నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పన అదే విధంగా చేసుకోవాలని చెప్పారు. ఏడు నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్యేలు గెలవాలంటే.. మున్సిపాలిటీ ఎన్నికలలో బీజేపీని గెలిపించాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మున్సిపల్ ఎన్నికలు పునాదిగా భావించాలన్నారు. మోదీ నాయకత్వంలో ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని, కాంగ్రెస్ ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. మహబూబ్ నగర్ మొదటి మేయర్ గా బీజేపీ కి అవకాశం ఇవ్వాలని, కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకుందామని కోరారు.

## ధన్వాడ కవుల ప్రతిభకు గుర్తింపు

**ధన్వాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శతజయంతోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కవితా సంకలన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం పాలమూరులోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ప్రముఖ రచయితలు, కవుల కవితలను సేకరించి ఈ పుస్తకాన్ని ముద్రించారు. సాహిత్య రంగంలో రాణిస్తున్న ధన్వాడ గ్రామ కవుల సేవలను తెలుగు భాషాభిమానులు, సత్యసాయిబాబా భక్తులు హర్షాతిరేకంగా ప్రశంసించారు.

## అభివృద్ధిని పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే

**మద్దూరును మున్సిపాలిటీ చేసింది సీఎం రేవంత్ రెడ్డి : మాజీ పిఎసిఎస్ చైర్మన్**

**మద్దూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ అధికారులు ప్రశ్నించడానికి బిఆర్ఎస్‌పార్టీ నాయకులు మున్సిపాలిటీ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని మద్దూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు అన్నారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర పరిపాలించిన మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ వివిధ శాఖ అధికారుల పై మరియు మాజీ ఎమ్మెల్యేల పై ఫోన్ టాపింగ్ చేయమని ఆదేశాలు ఇవ్వడం నిజం కాదా అని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యేకు ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా అని గుర్తు చేశారు. మద్దూరును మున్సిపాలిటీగా ప్రకటించిన 6 నెలలకే రూ. 150 కోట్ల డిపిఆర్ తయారు చేయడం, ప్రత్యేకంగా రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సుమారుగా కొడంగల్ నియో జకవర్గ మొత్తానికి రూ. 3,000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ సెంటిమెంటును రుద్దే ప్రయత్నం చేస్తుందని ప్రజలు మోసపోవద్దని అన్నారు. నాయకులు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం బాబు, యాసిన్, సర్పంచ్ సాయప్ప, బుచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం...!!

**తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



శివసేన రెడ్డి (ఫైల్)

**వనపర్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు కేటాయింపుల్లో అన్యాయం చేశారని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో బడ్జెట్ తీరు చాలా నిరాశ కలిగించిందన్నారు. క్రీడారంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించామని అన్నారు. కానీ క్రీడారంగానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు కేంద్ర బడ్జెట్ క్రీడాకారులను విస్మరించిందన్నారు. తెలంగాణ బడ్జెట్ లో క్రీడా రంగానికి ప్రత్యేక ప్రాతినిధ్యం ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

## ప్రాణాలు తీసిన అతివేగం..

(మొదటి పేజీ తరువాయి)

వివరాల ప్రకారం.. కల్వకుర్తిలోని శ్రీ చైతన్య ఫైనాన్స్ కంపెనీకి చెందిన వ్యక్తులు చారకొండ మండలం గోకారం గ్రామం సారగట్ల మైసమ్మ దేవాలయం వద్ద పూజ నిర్వహించుకుని తిరుగు ప్రయాణం చేసే క్రమంలో తిమ్మాయపల్లి వద్ద కల్వకుర్తి వైపు ప్రయాణిస్తున్న జెసిబి డిసిఎం వాహనాలను మధ్యలో బైక్ ఓవర్టేక్ చేయబోయే క్రమంలో మొదట డి సి ఎం టైర్ కు ఢీకొని జెసిబి వెనుక భాగంలో ఢీకొంది. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 అంబులెన్స్ లో పోలీస్ సిబ్బంది మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మృతులు మహేష్ చింతపల్లి డిండి మండలం, బన్నీ గౌరారం గ్రామం తెలకపల్లి మండలానికి చెందిన వ్యక్తులు కాగా ,మస్కు రాజకుమార్ జంగిరెడ్డిపల్లి వంగూరు మండలం కి చెందిన వ్యక్తులుగా పేర్కొన్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత



జిల్లా ఎస్పీ సునీత రెడ్డి (ఫైల్)

**వనపర్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా మారకుండా విద్యాబాటలో నడవాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్ - శ్రీ అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రమైన సమస్యలలో బాలకార్మిక వ్యవస్థ ఒకటన్నారు.5నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను కార్మికులుగా పనిచేయించడం వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినట్లేనని స్పష్టం చేశారు.వ్యవసాయం, గనులు, తయారీ, నిర్మాణ రంగం, పరిశ్రమలు, కర్మాగారాలు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, బిక్షాటన వంటి అనేక రంగాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తుండటం ఆందోళనకరమని తెలిపారు. బాల కార్మికులుగా కొనసాగడం వల్ల పిల్లలు సరైన విద్యకు, ఆరోగ్యానికి, భవిష్యత్తులో ఉన్నత జీవితం గడిపే అవకాశాలకు దూరమ వుతున్నారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యతో పాటు సరైన పోషకాహారం, ఆటలలో చురుకుదనం, తోటి పిల్లలతో పోటీపడే సామర్థ్యం అవసరమని చెప్పారు. సరైన మార్గదర్శకత్వం, నైపుణ్యాభి వృద్ధి, ఆర్థిక సహకారం లేకపోవడం వలన కొంతమంది చిన్నారులు నేరాల వైపు మళ్లే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థకు ప్రధాన కారణాలుగా పేదరికం, నిరక్షరాస్యత, తక్కువ ఆదాయం, కనీస అవస రాలు తీర్చలేని పరిస్థితులను పేర్కొంటూ, ఈ కారణాల వల్ల అనేక కుటుంబాలు తమ పిల్లల ను పనుల్లోకి నెట్టివేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా బాలలను పనిస్థలాల నుంచి రక్షి ంచి పాఠశాలల్లో చేర్చడం, తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరుగుతోందని వివరించారు. ఎవరైనా బాల కార్మికులు కనిపించినా లేదా బాలలు పనిచేస్తున్నట్లు సమాచారం ఉన్నా చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా అత్యవసర నెంబర్ 112కు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలను కోరారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను వెట్టిచాకిరి, బలవంతపు బిక్షాటన, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు తదితర ప్రదేశాల్లో పని చేయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ - శ్రీలో భాగంగా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 20 కేసులు నమోదు చేసి, 55 మంది బాలలు, 02 మంది బాలికలు - మొత్తం 58 మంది బాల కార్మికులను రక్షి ంచి విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ హృదయపూర్వకంగా అభినందించారు.

## భూత్పూర్‌లో బీజేపీకి బిగ్‌షాక్

**-ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ అధ్యక్షుడు ముత్యాల నర్సింహులు**

**భూత్పూర్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త :** భూత్పూర్ బీజేపీకి బిగ్‌షాక్ తగిలింది.భూత్పూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ముత్యల నర్సింహులుతో పాటు పార్టీ నాయకులు సునీల్,నవీన్,నరేష్,పద్మయ్య మరికొంత మంది కలిసి డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్,డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్, ఎమ్మెల్యే జీఎంఆర్ కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులకు బీ-ఫాంలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,అభ్యర్థులు ముడావత్ బాలకోటి(బాలు),కెంద్యాల పద్మలతో పాటు ఇతర నాయకులు కోరె పవన్,కెంద్యాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో నల్లబాడ్జిలతో బీఆర్ఎస్ నిరసన,ధర్నా

**- నల్లబాడ్జిలతో నాయకులు,కార్యకర్తల భారీ ర్యాలీ**



నిరసన తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



నల్లబాడ్జిలతో నిరసన,ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**భూత్పూర్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా కొట్లాడి,చావు అంచుల దాకా వెళ్లి తెలంగాణను సాధించి పదేళ్లపాటు సీఎంగా పనిచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత,మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఇబ్బంధులకు గురిచేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలు,హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి సీఎం రేవంత్‌రెడ్డి డైవర్స్ పాలిటీక్స్ పద్దతిని అలవలంభిస్తున్నారని భూత్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం తమ పార్టీ అధినేత,మాజీ సీఎం కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ అంటూ సిట్ నోటీసులు జారీ చేసి హైదరాబాద్‌లోని నందినగర్‌లోని కేసీఆర్ స్వగృహంలో విచారణ జరపడం విచాకరమని,ఇది కక్షసాధింపు చర్య అని పేర్కొన్నారు.మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారణ చేపట్టినందుకు నిరసనగా ఆదివారం భూత్పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పట్టణంలో నల్లబాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు.భూత్పూర్ చౌరస్తాలో గంట పాటు నిరసన,ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు మనెమోని సత్యనారాయణ,మేకల సత్యనారాయణ,తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ నారాయణగౌడ్‌లు మాట్లాడుతూ తమ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌పై రేవంత్ సర్కార్ కక్షసాధింపు చర్యకు పాల్పడుతోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బంధులకు గురిచేసినా,తెలంగాణ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండి సాధిక్,రాము రాథోడ్,ఎండి ఫసియోద్దిన్,ఆల శ్రీకాంత్‌రెడ్డి, ఎండిషాకీర్,సత్తూర్‌సురేష్‌గౌడ్,మూషసాయిలు,మూష బాలస్వామి, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,మాల విఠల్‌దాస్ వెంకటేష్,మండి ఆటో వెంకటయ్య,ఆకుల వెంకటయ్య,ఆకుల రాములు,ఆగిరి సత్యం,గొడుగు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్‌పై కక్ష కట్టిన కాంగ్రెస్...

**కౌకుంట్లలో భిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన**

**దేవరకద్ర,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా మండల కేంద్రమైన కౌకుంట్ల మండల వివేకానంద చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కేబిఆర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి పై కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని ఆయన తెలియజేశారు. కెసిఆర్ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్, శివకుమార్, తుమ్మల శేఖర్ రెడ్డి, కిష్టన్న, జాంగిర్, కురవ రవి, నీలి శ్రీనివాసులు, అప్పంపల్లి సర్పంచ్ మనోహర్ రెడ్డి, రాజోలి సర్పంచ్ మన్నెంకొండ, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### కేసీఆర్‌పై సీబీఐ విచారణకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన

**దామరగిద్ద, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పై సీబీఐ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్‌రెడ్డి మండల అధ్యక్షులు సుభాష్ ఆదేశాల మేరకు దామరగిద్ద మండలం యల్సన్‌పల్లి గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో యల్సన్‌పల్లి సర్పంచ్ పటేల్ శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు శశిధర్, నర్సిములు, రాజేందర్, నరేష్, యువ నాయకుడు గణేష్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కేసీఆర్‌కు మద్దతుగా తమ సంఘీభావాన్ని తెలిపారు.

## మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేసింది కాంగ్రెస్ : ఎమ్మెల్యే



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**గద్వాల ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మైనార్టీ సంక్షేమాని కి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే 10వ వార్డులో ప్రచారం చేశారు.గద్వాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. 10వ కౌన్సిలర్ అభ్యర్థి అలియా బేగం షకుర్ మద్దతుగా ఎమ్మెల్యే క ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.గద్వాల పట్టణ అభివృద్ధి కోసం నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి గద్వాల పట్టణాన్ని అభివృద్ధి వైపుగా నడిపించడం జరుగుతుందన్నారు.ప్రతి వార్డ్ లో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందనీ, అదేవిధంగా ప్రతి వార్డ్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వీధిదీపాలు, ఏర్పాటు చేయడం జరిగిందని , అదేవిధంగా గద్వాల జిల్లా కేంద్రం అభివృద్ధిలో భాగంగా కోట్లు రూపాయలతో ప్రధాన రహదారుల రోడ్లు నిర్మాణం పనులను ప్రారంభించామని, పట్టణం లోని మన అభ్యర్థులను గెలిపించి పట్టణంలోని అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,జి. వేణుగోపాల , మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూడూరు కృష్ణ, సర్పంచ్ నారాయణ, 9 వార్డ్ అభ్యర్థి రామలింగేశ్వర కాంళే నాయకులు ,అజయ్, రిజ్వాన్, దౌలన్న , యుగంధర్ గౌడ్, మోసిన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీసు యాక్ట్

**నెల రోజుల పాటు 30, 30(ఎ) సెక్షన్ అమలు**

**ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**మహబూబ్ నగర్ ఎస్పీ డి.జానకి**



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 28వ తేదీ సాయంత్రం 6గంటల వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 3 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టిన చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## డ్రగ్స్ మాఫియా దిష్టిబొమ్మ దగ్ధం

**సాహసి సౌమ్య ఆశయాలను కొనసాగించాలి**



దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలు

**వనపర్తి,ఫిబ్రవరి1 ప్రభాతవార్త:** డ్రగ్స్ మాఫియాను వేటాడి పట్టుకునే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సాహసి సౌమ్య ఆశయాలను కొనసాగించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో డ్రగ్స్ మాఫియా దాడిలో గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం పొందుతూ మరణించిన సౌమ్య చిత్రపటానికి భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) వనపర్తిపట్టణకమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.డ్రగ్స్ మాఫియా దిష్టిబొమ్మను దహనంచేసి నిరసన తెలిపారు.సౌమ్య అమర్ హై, సౌమ్య ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టి సౌమ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాణాలను బలిగొన్న వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సాహసంలో సౌమ్యను యువతులు బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, జ్యోతి, వెంకటమ్మ, సుప్రియ, బాలమణి,గాయత్రి, అలివేల సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి రోజు ప్రత్యేక పూజలు..

**మాగనూర్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** పౌర్ణమిని పురస్కరించుకొని మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పవిత్ర అభిషేకం, మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండవ సాధారణ ఎన్నికల్లో విత్‌డ్రాల్స్ లేవు

**మద్దూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగగా, మొత్తం 89 నామినేషన్లు దాఖలయ్యాయి. స్క్రూటినీ అనంతరం వీటిలో 71 నామినేషన్లు చెల్లుబాటు (వ్యాలిడ్) అయినట్లు అధికారులు వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఆదివారం నాడు విత్‌డ్రా గడువు ముగియగా,ఏఅభ్యర్థి కూడా నామినేషన్ ఉపసంహరణ (విత్‌డ్రా) చేయలేదని మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ ఒ ప్రకటనలో తెలిపారు.దీంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోఅభ్యర్థులు యథావిధిగా పోటీకిసిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## వైభవంగా శివ స్వాముల మహా పడిపూజ

**దామరగిద్ద, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో శివస్వాముల మహా పడిపూజను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములు భక్తి శ్రద్ధలతో పురవీధుల గుండా కళాశాల ఊరేగింపు నిర్వహించారు. శివ స్వాముల నృత్యాలు, ఆటపాటలు, భజనలతో గ్రామం భక్తి మయంగామారింది.అనంతరం లోకేశ్వరదేవాలయం సమీపంలో మహాపూజతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన శివ స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

## అర్హతగల ఓటర్లు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ కమిషనర్ సి.శ్రీకాంత్**

**మద్దూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల సందర్భంగా నిబంధనల మేరకు (అర్హత కలిగిన) ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలింగ్ సిబ్బంది, జోనల్ ఆఫీసర్లు, పిఓ., ఏపిఓ, ఓపిఓ., ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు స్వీకరిస్తామని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను మద్దూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని రమణ జూనియర్ ఏసిసి వద్ద అందజేయాలని సూచించారు. అర్హులైన ఎన్నికల సిబ్బంది అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సి.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.